క్లుప్తంగా

అద్దె చెల్లించని దుకాణాలకు తాళాలు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం షాపింగ్ కాంప్లెక్స్‌లో ఏడాదిన్నరగా అద్దెలు చెల్లించని దుకాణాలకు మున్సిపల్ సిబ్బంది మంగళవారం తాళాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ సురేష్, బిల్ కలెక్టర్లు శ్రీను, భాస్కర్, నర్సింహారావు ఉన్నారు.

ఘనంగా నవచండీయాగం

ఏన్కూరు: మండలంలోని గార్లఒడ్డు శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీ పెద్దమతల్లి సన్నిధిలో మంగళవారం శృంగేరి పీఠవేదపండితులు నవచండీయాగం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలశస్థాపన, గణపతి పూజ, చగవ్యప్రాశనం, ఋత్విక్‌వరుణం, అఖండదీపారాధన తదితర ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు వేణుగోపాలచార్యులు, నాగారాజు అచార్యులు పాల్గొన్నారు.

ముసలిమడుగులో కంటి వైద్య శిబిరం



కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ సుధారాణి

వైరారూరల్: మండలంలోని ముసలిమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వైద్య శిబిరాన్ని మంగళవారం గ్రామ సర్పంచ్ చింతనిప్పు సుధారాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు వుంద్రూ శ్యాంబాబు, కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ నల్లమల్ల బాంధవి, సూపర్‌వైజర్ ఆనంత రాములు, డీఈఓ కిరణ్, ఏఎన్ఎంలు కవిత ఆదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

ముదిగొండ: మండలంలోని మేడేపల్లిలో ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను తప్పించబోయి రహదారిపై దుమ్ములేకుండా నీటిని చల్లే ట్రాక్టర్ వాటర్‌ట్యాంకర్ మంగళవారం బోల్తాపడింది. ఆ సమయంలో రహదారి పక్కన రాకపోకలు సాగించేవారు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

కుట్టుమిషన్ అందజేత



పర్వీన్‌కు కుట్టుమిషన్ అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

వైరా: మండలంలోని పల్లిపాడుకు చెందిన నిరుపేద మహిళకు లయన్స్‌క్లబ్ సభ్యులు కుట్టుమిషన్ అందించారు. వైరా లయన్స్‌క్లబ్ సభ్యులు నూకల అన్నపూర్ణ, ప్రసాదరావు దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిరుపేదరాలు షేక్ పర్వీన్‌కు కుట్టు మిషన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ పీడీజీ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వీడీజీ-2 నంబూరి మధు, అధ్యక్షుడు చింతోజు నాగేశ్వరరావు, డాక్టర్ కృష్ణమూర్తి, ఉపేందర్ రావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో మరమ్మతులు చేయాలి

తల్లాడ: తల్లాడ బస్టాండ్‌లోని గుంతలను జనసేన సత్తుపల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ బండి నరేష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్టాండ్ ఆవరణలో గుంతలు ఏర్పడి వర్షం నీరు, డ్రెయినేజీ నీరు చేరి ప్రయాణికులకు ఆటంకంగా మారిందన్నారు. బస్టాండ్ ఆవరణలో నీరు చేరి చెరువును తలపిస్తుందన్నారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన సేన నాయకులు బంటి, దారెల్లి విజయ్, కొండ పవన్, ఆకర్ష్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాల టెక్నీషియన్స్ నూతన కార్యవర్గం ఎన్నిక



అధ్యక్షుడు సురేష్

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల సీసీ కెమెరాల టెక్నీషియన్స్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం సత్తుపల్లిలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుర్రాల సురేష్, ఉపాధ్యక్షుడిగా బుచ్చిరెడ్డి విజయ్‌కుమార్, సెక్రటరీగా మణి తేజ, కోశాధికారిగా రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, దేవేంద్ర, శరత్, నర్సింహారావు, సత్యనారాయణ, సుమన్ పాల్గొన్నారు.

వేపచెట్టుకు తెల్లటి ద్రావణం

చింతకాని: మండలంలోని నాగిలిగొండ గ్రామంలో వేపచెట్టుకు మంగళవారం తెల్లటి ద్రావణం పడుతుండడంతో చుట్టుపక్కల ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు. ద్రావణం ఆగకుండా వస్తుండడంతో వేప కల్లుగా ప్రజలు భావిస్తున్నారు.

కౌలు రైతుపై కనికరమేది..?



భూమి దున్నుతున్న కౌలు రైతు

- పథకాలన్నీ భూయజమానులకే..
- నష్టపోతున్న కౌలు రైతులు
- పట్టించుకోని పాలకులు

కల్లూరు రూరల్: అందరికీ తిండి కావాలంటే వ్యవసాయం తప్పనిసరి. కాని అలాంటి వ్యవసాయం చేయడమంటే రైతులు విసిగిపోతున్నారు. ఖర్చులు పెరిగి.. గిట్టుబాటు ధరలు రాక అప్పుల పాలవుతున్నారు. భూమి ఉండి సొంతంగా వ్యవసాయం చేసుకునే రైతుల పరిస్థితి ఓ మోస్తరుగా ఉండగా.. భూమి లేక కౌలుకు పొలం తీసుకుని సాగు చేపట్టే వారి పరిస్థితి దారుణంగా ఉంది. పంట పండినా పండకపోయినా.. వాతావరణం అనుకూలించినా లేకపోయినా.. గిట్టుబాటు ధర వచ్చినా.. రాకపోయినా చివరకు రెక్కల కష్టంతో పాటు అప్పు మాత్రమే కౌలు రైతులకు మిగులుతుంది.

కౌలు రైతుకు గుర్తింపు ఏది..

కల్లూరు డివిజన్ పరిధిలో సాగర్ ఆయకట్టు కింద 1.38 లక్షల ఎకరాల ఆయకట్టు సాగు అవుతుంది. ఈ భూముల్లో పంట పండించేది అధికశాతం కౌలు రైతులే, డివిజన్ పరిధిలో సుమారు 45 వేలమంది కౌలు రైతులు భూములు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు. కౌలు రైతుకు నేరుగా తాము పండించిన పంటను అమ్ముకునే పరిస్థితి లేదు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించాలంటే భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకం ప్రామాణికంగా తీసుకుంటున్నారు.

భూయజమానులకే ప్రభుత్వ పథకాలు..

భూమి పట్టా కలిగి ఉన్న రైతులకు బ్యాంకు రుణాలు ఇస్తున్నారు. ప్రభుత్వం నుంచి రైతుబంధు, రైతు బీమా, సబ్సిడీ పరికరాలు అందుతున్నాయి. ఈ ప్రాంతంలో భూములు కలిగిన ఆంధ్రా ప్రాంత రైతులకు సైతం రైతుబంధు, రైతు బీమా కల్పిస్తున్నారు. కల్లూరు మండలంలోని సుమారు 900 ఎకరాలు ఆంధ్రా ప్రాంత రైతులు భూములు కలిగి ఉన్నారు. అదే విధంగా పెనుబల్లి, సత్తుపల్లి, వెంసూరు, తల్లాడ మండలాల్లో 2,000 ఎకరాలకు పైగా భూములు వారి ఆధీనంలోనే ఉన్నాయి. వీటిని కూడా ఆయా గ్రామాల్లో కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్నారు.

65 శాతం సాగు కౌలుదారులే..

వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులు ఎటువంటి గుర్తింపు లేకుండా పోయింది. వ్యవసాయ రంగంలో సుమారు 65శాతం భూయజమానులు వ్యవసాయం చేయటం లేదు. తమ భూములను కౌలుకు ఇస్తున్నారు. దీంతో కౌలు రైతులు ఆ భూములను కౌలుకు తీసుకొని సాగు చేపడుతున్నారు. కానీ వీరికి సాయమందకపోవడంతో తప్పని పరిస్థితుల్లో సాగు వ్యయం కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు.

కౌలు రైతు రుణాలు మాఫీ చేయాలి..

తెలంగాణ కౌలు రైతు చట్టం సెక్షన్ 10(4) ప్రకారం బ్యాంకుల నుంచి కౌలు రైతులు రుణాలు పొందే అవకాశం ఉంది. దీంతో 2016లో కౌలు రైతులు బ్యాంకుల నుంచి రుణాలు పొందారు. 2017లో ప్రభుత్వం కౌలు రైతు చట్టాన్ని రద్దు చేసింది. గతంలో పొందిన రుణాలను కొంతమంది రైతులు చెల్లించాక వివిధ కారణాలతో పలువురు రైతులు రుణాలు చెల్లించలేక పోయారు. లక్ష రూపాయలు రైతు రుణమాఫీలో కౌలు రైతుల రుణాలు కూడా మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి..



నేను ఐదు ఎకరాలు పొలం కౌలుకు తీసుకొని సాగు చేశాను. సుమారు రూ.20 లక్షల వరకు కౌలుతో పాటుగా పెట్టుబడి పెట్టాను. చీడపీడలు, వైరస్ తెగులు సోకటంతో పాటు అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయాను. నాలాగే అనేక మంది రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ప్రభుత్వం మా కౌలు రైతులను గుర్తించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలి.

– కర్నాటి పిచ్చిరెడ్డి, కౌలు రైతు, కప్పలబంధం

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎంపీడీఓ మహాలక్ష్మి

పెనుబల్లి : పెనుబల్లిలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. మంగళవారం ఎంపీపీ లక్కినేని అలేఖ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ప్రస్తావించారు. మధ్యాహ్నం కేవలం ఆరుగురు ఎంపీటీసీలు మాత్రమే హాజరై క్వారం పూర్తి కాని పరిస్థితుల్లో సమావేశాన్ని ఆలస్యంగా ప్రారంభించారు. వివిధ శాఖాధికారులు వారి వారి శాఖల పరిధిలోని ప్రగతిని వివరించారు. తరుగు పేరుతో రైతుల వద్ద ఎక్కువ ధాన్యాన్ని వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదుతో అడవిమల్లేలలోని రైస్ మిల్లును సీజ్ చేసినట్లు తహసీల్దార్ రమాదేవి వివరించారు. సమావేశం ఉదయం వేళల్లో జరిగే విధంగా చూడాలని ఎంపీపీ అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులతో పాటు ముఖ్యమైన అధికారులు హాజరయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మోహన్ రావు, తహసీల్దార్ ఎం.రమాదేవి, ఎంపీడీఓ మహాలక్ష్మి, ఎంపీటీసీ లక్ష్మీకాంత, పలువురు సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

పరిహారం చెల్లించాలి



పంటలను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

మధిర: పంట నష్టపరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు మద్దాల ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన ఖమ్మంపాడు, దెందుకూరు గ్రామాల రెవెన్యూ పరిధిలోని వరి పంటలను మంగళవారం సీపీఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కజొన్న, వరి, మునగ, మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. పిడుగుపాటుతో మూగ జీవాలు, పశువుల కాపరులు ప్రాణాలు కోల్పోయారని, వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు, వెంకట నరసయ్య, వడిత్య లాలు, అమరయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' లబ్ధిదారుల ఎంపిక



లాటరీ తీస్తున్న ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ బుజ్జీ

ఏన్కూరు: డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పంపిణీ పారదర్శకంగా జరిగిందని ఎంపీపీ ఆరెం వరలక్ష్మి తెలిపారు. మండలలోంని తిమ్మారావుపేట రైతువేదికలో తిమ్మారావుపేట, ఎర్రబొడు తండ లబ్ధిదారులకు మంగళవారం డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పంచాయతీకి 20 ఇళ్ల చొప్పున రెండు పంచాయతీలకు కలిపి 40 గృహాలను కేటాయించారు. ఈ పంచాయతీల్లోని 45 మంది అర్హులైన లబ్ధిదారులను అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంపిక చేశారు. వీరి పేర్లను బాక్సులో వేసి లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బాదావత్ బుజ్జీ, తహసీల్దార్ ఎస్కే ఖాసీం, మండల ప్రత్యేకాధికారి సంజయ్‌కుమార్, ఎంపీటీసీ లచ్చిరాం, సర్పంచ్‌లు సుహాసిని, జాగ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి



మాట్లాడుతున్న ఏఐసీసీ నాయకుడు సంజీవరావు

కల్లూరు: టీయూసీపీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్ రాజుకు రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని అఖిల భారత క్రిస్టియన్ కౌన్సిల్ (ఏఐసీసీ) నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని శాంతినగర్‌లోని ఇమ్మానియేల్ బాప్టిస్ట్ చర్చిలో ఏఐసీసీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐసీసీ మండల అధ్యక్షుడు సంజీవరావు మాట్లాడుతూ.. క్రైస్తవ సమాఖ్య పక్షాన అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఐసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజు, జిల్లా మీడియాసెల్ అధ్యక్షులు పాస్టర్ డేవిడ్‌రాజు, జీవన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి దాయకర్, కోశాధికారి పాస్టర్ జాన్ పరంజ్యోతి, పాస్టర్ సుందర్‌రాజు, పాస్టర్ సంసోన్, ఇస్రాయేల్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'లో సౌకర్యాలు కల్పించాలి



కూలీలతో మాట్లాడుతున్న డాక్టర్ దయానంద్

పెనుబల్లి : ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలని దిశా కమిటీ మాజీ సభ్యుడు డాక్టర్ మట్టా దయానంద్, విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. పెనుబల్లి రాతోని చెరువు వద్ద జరుగుతున్న ఉపాధిహామీ పనులను మంగళవారం ఆయన సందర్శించి కూలీలతో మాట్లాడారు. పని ప్రదేశంలో వారు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే కూలీలకు సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సందర్భంగా కూలీలకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు వెంకటేశ్వరావు, సాయి, శ్రీనివాసరావు, చెన్నకేశవ, రాజ్‌కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు తగవు



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు

తల్లాడ: సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యపై తప్పుడు ఆరోపణలు చేయడం తగవని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు అన్నారు. మంగళవారం తల్లాడ పోలీస్ స్టేషన్లో అసభ్యంగా మాట్లాడిన కోటూరి మానవతారాయ్, అతని అనుచరులపై ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఆరోగ్యం, వ్యక్తిగత పనుల రీత్యా నాలుగు రోజులు విశ్రాంతి తీసుకుంటే ఉద్దేశ పూర్వకంగా నిందారోపణలు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు జొన్నల గడ్డ కిరణ్, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, జమలయ్య, సుదర్శన్‌రావు, ఉదయ్, శ్రీను, కృష్ణ, శశికుమార్, వంశీ, వీరయ్య పాల్గొన్నారు.

రైతులకు అండగా సీఎం కేసీఆర్



కొణిజర్ల: మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్



బోనకల్: మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

కొణిజర్ల: కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తూ సీఎం కేసీఆర్ రైతులకు అండగా నిలుస్తున్నారని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. మండలంలోని పల్లిపాడులో గోపవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన మంగళవారం డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీసీసీబీ చైర్మన్ నాగభూషణం మాట్లాడుతూ.. కౌలు రైతులు పంట అమ్మినప్పుడు పట్టాదారు వివరాలు కాకుండా కౌలు రైతుల వివరాలు నమోదు చేసుకుంటే నేరుగా వారి అకౌంట్‌లోనే నగదు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రవి, వైస్ చైర్మన్ రమేష్, డైరెక్టర్లు రామారావు, సత్యనాగేంద్ర, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ సీతారాములు, వార్డు కౌన్సిలర్లు నాగేశ్వరరావు, వేణు, రామారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు చిరంజీవి, శ్రీనివాసరావు, వైరా ఏడీఏ బాబూరావు, ఏఓ బాలాజీ, సొసైటీ సీఈఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మక్క కొనుగోలు కేంద్రం ప్రారంభం..

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో సోమవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరావు, రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం, మక్కలు విక్రయించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం అధికారి విజయకుమారి, మార్క్‌ఫెడ్ డీఎం సునీత, ఎంపీపీ సౌభాగ్యం, సహకార సంఘం ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, శ్రీను, నాగేశ్వరరావు, సీఈఓ ఉమామహేశ్వరావు పాల్గొన్నారు.

ప్రభుత్వం బాధ్యత వహించాలి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

వైరారూరల్: రైతులు పంటకు ప్రభుత్వం బాధ్యత వహించి త్వరితగతిన కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఉత్పత్తులను మిల్లరు తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తోట నాగేశ్వరరావు, తిరుమలరావు, కామినేని రవి, చిత్తారు మురళి, మాడపాటి మల్లికార్జున్, చందాషాహిబ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి



భట్టి పాదయాత్రలో పాల్గొన్న నాయకులు

ముదిగొండ: కాంగ్రెస్ హయంలోనే అభివృద్ధి జరిగిందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు వనం ప్రదీప్తబాబు, బుల్లెట్‌బాబులు అన్నారు. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపడుతున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో మంగళవారం వీరు పాల్గొన్నారు. బట్టితో కలిసి రోజంతా పాదయాత్ర చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ పాదయాత్రను చూస్తుంటే ఆనాటి వైఎస్సార్ గుర్తుకొచ్చారని అన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం..

ఎర్రుపాలెం: మండలంలోని పలు గ్రామాల్లో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంలో పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బండారు నర్సింహారావులు ఇంటింటి ప్రచారం చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడియం శ్రీనివాసరావు, వేమిరెడ్డి అరవింద్‌రెడ్డి, కంచర్ల వెంకటనర్సయ్య, బోస్, పాండు రంగారావు, పూర్ణ, జానీ బాషా, వెంకటనారాయణ, వెంకటేశ్వరరెడ్డి, జనార్ధన్, ప్రసాద్, విజయ్‌కుమార్, అనీల్‌కుమార్, వెంకటరత్నం, వసంత్‌కుమార్, నాగబాబు ఉన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ




ఈశ్వరీ (978) ఎంపీసీ




కె.గోపి (456) ఎంపీసీ

ముదిగొండ: ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్‌మీడియట్ ప్రథమ, ద్వితీయ చదివిన విద్యార్థులు మంగళవారం వెలువడ్డ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ముదిగొండకు చెందిన కె.గోపి ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 456/470 మార్కులు సాధించాడు. ద్వితీయ సంవత్సరంలో సువర్ణాపురంకు చెందిన జి.ఈశ్వరీ ఎంపీసీలో 978/1000 మార్కులు సాధించి కాలేజీ టాపర్‌గా నిలిచింది. న్యూలక్ష్మీపురం కస్తూర్బాగాంధీ కళాశాలలో బాలికల విద్యాలయంలో ధరావత్ వనిత బైపీసీ ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 960మార్కులు సాధించింది. పి.ప్రవళిక బైపీసీలో 953 మార్కులు సాధించింది. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుకు కళాశాలల ప్రిన్సిపల్స్ వి.శ్రీనివాస్, ఇందిర, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.


కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



పి.రేవతి (944) బైపీసీ



పి.జీవన్ (921) ఎంపీసీ



జి.విష్ణు (844) సీఈసీ

కల్లూరు: ఇంటర్ ఫలితాల్లో కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో పి.జీవన్ 921 మార్కులు సాధించాడు. బైపీసీలో పి.రేవతి 944 మార్కులు, సీఈసీలో జి.విష్ణు 884 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎం.అనిల్ కుమార్ 386 మార్కులు, కె.జయేంద్ర 361 మార్కులు, సీహెచ్ ఉమామహేష్ 353 మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు, అధ్యాపకులు అభినందించారు.

గురుకుల కళాశాలలో..

గురుకుల విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో ఎంఈసీలో టి.ప్రజ్ఞ 942 మార్కులు, సీఈసీలో ఎన్.భావ్య 924 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంఈసీలో జి.ఆకాంక్ష 426 మార్కులు, సీఈసీలో బి.నాగేశ్వరి 466 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ శ్రీలత పేర్కొన్నారు.

పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

పెనుబల్లి: పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు బైపీసీ విభాగంలో సీహెచ్ హర్షిత ద్వితీయ సంవత్సరంలో 963 మార్కులు సాధించగా, ఎంపీసీ విభాగంలో జి.మేనాకుమారి 948 మార్కులు సాధించింది. సీఈసీ విభాగంలో సీహెచ్.నవ్య దేవిక 926 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. వీరిని ప్రిన్సిపల్ ఎ.అనిత అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

టేకులపల్లి మోడల్ స్కూల్‌లో ..

ద్వితీయ సంవ్సరం ఎంపీసీ విభాగంలో వి.అంకిత 977 మార్కులు, బైపీసీ విభాగంలో జి.నాగేశ్వరి 917 మార్కులు, సీఈసీ విభాగంలో ఉమా ధనలక్ష్మి 903 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ నాగరాజు తెలిపారు.

బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



యామిని (947) బైపీసీ



బానుమాధవ్ (928), ఒకేషనల్



జి.పావని (974) సీఈసీ



ఎం.సుమలత (884), సీఈసీ

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తీర్ణతా ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. వేమిరెడ్డి యామిని బైపీసీ విభాగంలో 947 మార్కులు, ఒకేషనల్‌లో ద్వితీయ సంవత్సర విద్యార్థి ఎస్.బానుమాధవ్ 928 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో బైపీసీ విద్యార్థిని 423 మార్కులు సాధించింది. ఎర్రుపాలెంలోని గురుకుల కళాశాలలో ద్వితీయ సంవత్సరం సీఈసీ విద్యార్థిని జి.పావని 974 మార్కులు, ఎం.సుమలత 884 మార్కులు, డి.మోహిత ఎంఈసీ విభాగంలో 958 మార్కులు సాధించగా, ప్రథమ సంవత్సరంలో ఎంఈసీ విభాగంలో 430, సీఈసీలో కె.రజిని 452 మార్కులు సాధించింది. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాలల ప్రిన్సిపాల్స్ ఎస్.రమణారెడ్డి, ఎం.వద్మావతి, అధ్యాపకులు అభినందించారు.

ఇంటర్‌లో కేజీబీవీ విద్యార్థులు..



శ్రీనిత్య (979) ఎంపీసీ

చింతకాని: ఇంటర్ పరీక్ష ఫలితాలలో చింతకాని మండలం లచ్చగూడెంకు చెందిన కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ విభాగంలో కొనుగోటి శ్రీనిత్య 979 మార్కులు, బైపీసీ విభాగంలో బి.సిందు 964 మార్కులు ప్రథమ సవత్సరం ఎంపీసీ విభాగంలో వి.ఆదిలక్ష్మి 465, బైపీసీ విభాగంలో పి.అనూష 410 మార్కులు సాధించారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన దాసరి సిరి హెచ్ఈసీ గ్రూప్‌లో 972/1000 మార్కులతో స్టేట్ ర్యాంక్ సాధించగా.. ఎంపీసీలో జి.పూజిత, బి.విజయలక్ష్మి 974 మార్కులు, వి.విజయ 973 మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, అధ్యాపకులు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, రజియ సుల్తాన అభినందించారు.

స్టేట్ ర్యాంక్ సాధించిన గీతిక..



కొవ్వూరు గీతిక (466), ఎంపీసీ

సత్తుపల్లిటౌన్: ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షా ఫలితాలలో పట్టణానికి చెందిన కొవ్వూరు సాంబశివరావు, వాణి దంపతుల కుమార్తె గీతిక ఎంపీసీ విభాగంలో 466/470 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు గీతికకు అభినందనలు తెలిపారు.

బేతుపల్లి విద్యార్థి ప్రతిభ..



సాత్విక (466) ఎంపీసీ

సత్తుపల్లిరూరల్: ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో మండలంలోని బేతుపల్లికి చెందిన ఎంపీసీ విద్యార్థిమన్నేని సాత్విక 466 మార్కులు సాధించింది. సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ఉద్యోగి ఓంకార్ కుమార్తె సాత్విక అత్యధిక మా ర్కులు సాధించడంతో ఎంపీ బండి పార్థసారధిరెడ్డి, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ చెన్నుపాటి విజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ వీఎస్ఆర్.కుమారి, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు అభినం దించారు.

హోంగార్డు కుమారుడికి అభినందనలు..

మధిర: మధిరటౌన్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న మధిర పట్టణానికి చెందిన నంద్రు మల్లికార్జున్ కుమారుడు చైత్ర తేజ మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో 988/1000 మార్కులు సాధించాడు. దీంతో ఏసీపీ రెహమాన్, మధిర సీఐ మురళి తదితరులు అభినందించారు.



చైత్ర తేజను అభినందిస్తున్న ఏసీపీ, సీఐ